సూర్యాపేట : కలెక్టర్ వెంకట్రావ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

చివ్వెంల : ఉండ్రుగొండ లక్ష్మీనృసింహ ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ మోత్కూరు మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్

సూర్యాపేటలో సంత్ నిరంకార్ ధ్యాన కేంద్రంలో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

ఘనంగా నూతన వేడుకలు

- జిల్లావ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ఊరూరా కేక్ కటింగులతో సంబురాలు
- చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

నమస్తే తెలంగాణ న్యూస్ నెట్‌వర్క్, జనవరి 1 : సూర్యాపేట జిల్లావ్యాప్తంగా ప్రజలు నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయాలు, మసీదులు, చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీంతో ఆలయాలు, మసీదులు, చర్చిలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మహిళలు ఇండ్ల మందు రంగురంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీని పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సూర్యాపేట సిటీ : జిల్లా పోలీసు కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలో మాట్లాడుతున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

పెన్‌పహాడ్ : అనంతారంలోని ప్రేమ మందిరంలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ మామిడి అనితాఅంజయ్య

మేళ్లచెర్వు : రామాపురంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వర్‌రావు

మఠంపల్లి : ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందిస్తున్న శుభోదయ యూత్ అధ్యక్షుడు జయభారత్‌రెడ్డి

తిరుమలగిరి : తొండ గ్రామ చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు

నేరేడుచర్ల : కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొంటున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

సమాజ సేవలో అంతా భాగస్వాములు కావాలి

- సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- మాతా అరవింద, సంత్ నిరంకార్ కేంద్రాల్లో కార్యక్రమాలకు హాజరు

సూర్యాపేట టౌన్, జనవరి 1 : ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల అరవింద ధ్యాన మందిరంలో సోమవారం నిర్వహించిన ధ్యాన కార్యక్రమంతో పాటు విద్యానగర్‌లో గల సంత్ నిరంకార్ కేంద్రంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరై పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ అందించే నిస్వార్థమైన సేవలే అద్భుత ఫలితాలు అందిస్తాయన్నారు. ఇతరుల పట్ల ప్రేమ, దయాగుణాలతో మెలిగే వారికి ఎప్పుడూ విజయమే చేకూరుతుందన్నారు. ఇటువంటి మానవతా కేంద్రాలు మానవ మనుగడకు ఎంతో దోహద పడుతాయని తెలిపారు. యోగా, ధ్యానాలతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తండ్రి గుంటకండ్ల రాంచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దోసపాటి గోపాల్, వేదాసు వెంకయ్య, సంఘం సభ్యులు కొల్లు మధుసూదన్‌రావు, అంగిరేకుల నాగార్జున, మీలా మహదేవ్, కడారు సరళాదేవి, పెద్దిరెడ్డి గణేశ్, ఉప్పల ఆనంద్, డాక్టర్ కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేంకటేశుడికి ఘనంగా పూలంగి సేవ

మేళ్లచెర్వు, జనవరి 1 : ధనుర్మాస వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ భూనీలా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి సోమవారం పూలంగి సేవ నిర్వహించారు. వైష్ణవ ఆలయాల్లో విష్ణు సహస్ర నామ పారాయణం, పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు, సప్త హారతులు తదితర సేవలను అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించారు. ఆయా కార్యక్రమాల్లో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ, భానుకిరణ్‌శర్మ, వరప్రసాదాచార్యులు, శ్రీనివాసాచార్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

పూలంగి సేవలో స్వామివారు

ప్రశాంతంగా డిసెంబర్ 31 వేడుకలు : ఎస్పీ

సూర్యాపేట సిటీ, జనవరి 1 : డిసెంబర్ 31న వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని ఎస్పీ రాహుల్ హెగ్డే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనిఖీల్లో 68మందిపై డ్రంకెన్ డ్రైవ్, 22న్యూ సెన్స్ యాక్ట్ ఈ-పెట్టి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

భక్తులకు ప్రవచనాలు చేస్తున్న మహా స్వామిజీ

సూర్య దేవాలయాన్ని మహా స్వామిజీ సందర్శన

అర్వపల్లి, జనవరి 1 : మండలంలోని తిమ్మాపురం సూర్య దేవాలయాన్ని కర్ణాటక రాష్ట్ర హల్తీపూర్ వామన ఆశ్రమ పీఠాధిపతి మహా స్వామిజీ సోమవారం దర్శించుకున్నారు. లోక కల్యాణార్థం తాను పర్యటిస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతీఉత్తమ్

కోదాడ టౌన్, జనవరి 1 : పిల్లల సంఖ్య తక్కువగా ఉందని పాఠశాలలను ఎత్తివేసే పరిస్థితే లేదని, ప్రతి తండాలో పాఠశాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే పద్మావతీఉత్తమ్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆమెను టీఎస్‌యూటీఎఫ్ డివిజన్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సలహాలు, సూచనలతో విద్యారంగాన్ని పటిష్టం చేస్తామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ధనమూర్తి, మంగా, నాగేశ్వర్‌రావు, జనార్దన్, శ్రీనివాస్‌రావు, ఉపేందర్, ఆంజనేయులు, మోతీలాల్, నక్క శ్రీను, సత్తార్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఉపాధ్యాయులు

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ/ మాడ్గులపల్లి : జనవరి 1: అధికారంలో లేకపోయినప్పటికీ కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మాడ్గుల పల్లి మండలం కొత్తగూడేనికి చెందిన సింగం జానకమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆమెకు పార్టీ సభ్యత్వం ఉండడంతో పార్టీ నుంచి మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్ ఆమె భర్త సైదులుకు సోమవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో లేదని ఏ ఒక్క కార్యకర్త కూడా ఆవేదన చెందవద్దని పార్టీ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుందనిఅన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ సింగం శివ, సూదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం వెంకట్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నల్లగొండ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, దాసరి జానయ్య, కొండా నవీన్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

జానకమ్మ కుటుంబానికి బీమా చెక్కు అందజేస్తున్న కంచర్ల భూపాల్ రెడ్డి

విశ్వకర్మ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా గోపి

బొడ్రాయిబజార్, జనవరి 1 : అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కట్టోజు గోపి, ప్రధాన కార్యదర్శిగా కడవెంటి సతీశ్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కౌలే జగన్నాథం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గోపి మాట్లాడుతూ విశ్వకర్మల సమస్యల పరిషారంతో పాటు, విశ్వకర్మ మహాసభ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు కౌలే జగన్నాథంకు ధన్యవాదాలు తెలిపారు. గోపి నియామకంపై పట్టణానికి చెందిన విశ్వకర్మలు, కార్పెంటర్ వర్కర్లు అభినందనలు తెలిపారు.

గోపి

ఇంటింటికీ అయోధ్య రామాలయ అక్షింతల పంపిణీ

బొడ్రాయిబజార్ : అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

తుంగతుర్తిలో అక్షింతలు అందిస్తున్న భక్తులు

బొడ్రాయిబజార్, జనవరి 1 : అయోధ్యలోని శ్రీరామ జన్మభూమిలో ఈ నెల 22న శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా అయోధ్య రామ జన్మ మందిరంలో పూజలు చేసిన అక్షింతలను ఈ నెల 15వరకు ప్రతి ఇంటికీ పంపిణీ చేయనున్నట్లు పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్‌రావు, 42వ వార్డు బాధ్యులు చలమల్ల నర్సింహ్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని 42వ వార్డులో ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేసి మాట్లాడారు. నూతన అయోధ్య రామ మందిరం ఫొటోలు, జనవరి 24 తర్వాత నూతన మందిరాన్ని దర్శించుకునేందుకు రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికలు అందించారు. పంపిణీ చేసిన అక్షింతలను ప్రతి ఒక్కరూ తమ ఇంట్లోని పూజా మందిరంలో ఉంచి ఈ నెల 22న శ్రీరామ తారకమంత్రాన్ని 108సార్లు జపించి అట్టి అక్షింతలను కుటుంబ సభ్యులంతా శిరస్సుపైన వేసుకొని శ్రీరాముని కృపకు పాత్రులు కావాలని కోరారు. అదేరోజు సాయంత్రం తమ సింహద్వారం ముందు ఐదు దీపాలు వెలిగించాలని కోరారు. కార్యక్రమంలో బొట్టు వీరయ్య, అనంతుల రవీందర్, కందగట్ల అనిల్, మొరిశెట్టి రామ్మూర్తి, చల్లమల్ల సుజాత, కర్నాటి కృష్ణవేణి, ధనలక్ష్మి, దామోర రమ, గుండ ప్రేమలత, మీల లలిత, అనంతుల హేమమాలిని, మోశెట్టి కవిత, వెంపటి విజయలక్ష్మి పాల్గొన్నారు.

తుంగతుర్తి : అయోధ్య రామమందిరం నుంచి వచ్చి అక్షింతలకు సోమవారం ప్రత్యేక పూజలు చేసి మాజీ ఎంపీటీసీ పులిపంపుల సైదులుగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజస్థాన్‌కు చెందిన ప్రముఖ గోల్డ్ వ్యాపారి ఆనంద్ స్థానిక రామాలయానికి రూ.40వేల విలువైన నూతన మైక్‌సెట్‌ను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు కాటూరి రామాచార్యులు, చైర్మన్ ముత్యాల వెంకన్న, ఓరుగంటి సత్యనారాయణ, గోపాల్‌రావు, గాజుల సోమన్న, బండారు దయాకర్, వినయ్, ఈగ నాగన్న, ఎలగందుల సంజీవ, ముత్యాల మల్లయ్య, తల్లాడ కేదారి, గిరి, ఆనంద్, గోపారపు సత్యనారాయణ, రమేశ్, పెద్దబోయిన అజయ్‌కుమార్, మల్లయ్య, తల్లాడ భిక్షం, ఓరుగంటి సంతు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

నూతనకల్ : అయోధ్య రాముడి పూజిత కలశం, అక్షింతల శోభాయాత్రను మండలకేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మద్ది సంజీవరెడ్డి, కాప రవికుమార్, తీగల గిరిధర్‌రెడ్డి, పన్నాల రమామల్లారెడ్డి, బీమిడి నారాయణరెడ్డి, విఠల్‌రెడ్డి, జక్కుల ఉప్పలయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : అయోధ్య రామమందిర అక్షింతలను పట్టణంలో సోమవారం ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గౌరు శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, మహేందర్, మరాటి అంజయ్య, శంకర్ పాల్గొన్నారు.

బస్టాప్‌లో సిమెంట్ బల్లలు ఏర్పాటు చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

బస్టాప్‌లో సిమెంట్ బల్లాల ఏర్పాటు

నేరేడుచర్ల, డిసెంబర్ 26 : ప్రయాణికుల సౌకర్యార్థం దాతల సహకారంతో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాప్‌లో సోమవారం సిమెంట్ బల్లాలు ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాప్‌లో బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికుల ఇబ్బంది గమనించి సిమెంట్ బల్లాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ బట్టు మధు, మండల కార్యదర్శి రామస్వామి , గుండా సత్యనారాయణ, సూర్యనారాయణరెడ్డి , యూసుఫ్ వెంకన్న, విశ్వనాథం, రంగారెడ్డి పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

పాలకవీడు, జనవరి 1 : మండలంలోని జాన్‌పహాడ్ దర్గా గ్రామంలో గల సైదులు బాబా సమాధుల వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సైదులుబాబా సమాధుల వద్ద ప్రత్యేక చాదర్ సమర్పించారు. కార్యక్రమంలో దర్గా ముజావర్ జానీ, నేరేడుచర్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, పాలకవీడు నాయకులు శేషిరెడ్డి, శ్రీకాంత్, వెంకటీ, నాగరాజు, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

అర్హులందరికీ దరఖాస్తులు అందించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సైదులు

మోతె, జనవరి 1 : అర్హులందరికీ ప్రజా పాలన దరఖాస్తులు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అడిగిన ప్రతి ఒక్కరికీ ప్రజా పాలన దరఖాస్తులు అందించాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, గుంటగాని ఏసు, కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, సోమగాని మల్లయ్య, బానోతు లచ్చిరాం పాల్గొన్నారు.

పాలడుగు రామాలయంలో ఉత్తరద్వార దర్శనం

మోత్కూరు, జనవరి 1 : మండలంలోని పాలడుగు గ్రామంలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి ఉత్తర ద్వార దర్శనాన్ని సర్పంచ్ మరిపెల్లి యాదయ్య సోమవారం ప్రారంభించారు. ఆలయ పురోహితులు శివానందశర్మ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చలాన్లపై డిస్కౌంట్‌ను ఉపయోగించుకోవాలి

నూతనకల్, జనవరి 1 : వాహనదారులు పెండింగ్ ఛలాన్ల చెల్లింపునకు ప్రభుత్వం కల్పించిన డిస్కౌంట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ చలిగంటి నరేశ్ తెలిపారు. మండలకేంద్రంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆయా వాహనాల పెండింగ్ ఛలాన్లపై ప్రభుత్వం 50నుంచి 90శాతం వరకు డిస్కౌంట్ ఇచ్చిందన్నారు. ఈ నెల 10వ తేదీ వరకు అవకాశం ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది వెంకట్‌రెడ్డి, విజయ్, లక్ష్మణ్, తిరుపతి ఉన్నారు.

తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా నవీన్

నడిగూడెం, జనవరి 1 : తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడిగా సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంగ్లీశ్ లెక్చరర్ గోరంట్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ నందిగామ ఈశ్వర్‌ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను పలువురు అధ్యాపకులు అభినందించారు.

నూతన వేడుకల్లో పాల్గొని వెళ్తూ ప్రమాదంలో వ్యక్తి మృతి

మునగాల, జనవరి 1 : స్వగ్రామానికి వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మునగాల మండల కేంద్రానికి చెందిన కైరోజు కర్ణాకర్‌చారి(38) ఖమ్మం జిల్లాలో నివాసముంటున్నాడు. డిసెంబర్ 31న ఆదివారం మునగాలలో ఉంటున్న తల్లిని ఖమ్మం తీసుకెళ్లేందుకు వచ్చాడు. అప్పటికే తల్లి ఖమ్మం వెళ్లినట్లు తెలిసింది. అనంతరం బంధువులు, స్నేహితులతో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నాడు. రాత్రి ద్విచక్రవాహనంపై ఖమ్మం బయల్దేరగా మద్దులపల్లి సమీపాన జరిగిన ప్రమాదంలో మృతిచెందాడు. మునగాలలో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో..

సూర్యాపేట సిటీ, జనవరి 1 : కారు లారీ కిందకు దూసుకుపోయిన ప్రమాదంలో ఒకరు మృతిచెందిన సంఘటన జిల్లాకేంద్రంలోని హైటెక్ బస్టాండ్ సమీపంలో సోమవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కారులో ముగ్గురు బయల్దేరారు. అతి వేగంగా వస్తున్న కారు జిల్లాకేంద్రంలోని హైటెక్ బస్టాండ్ వద్ద ముందున్న లారీని తప్పించబోయి దాని కిందికి దూసుకుపోయింది. ప్రమాదంలో ముందు కూర్చున్న మాలధారులు ఇద్దరు బతికి బయటపడగా వెనుక కూర్చున్న మేక సతీశ్(41) అక్కడికక్కడే మృతి చెందాడు.

ఘనంగా అయ్యప్పకు లక్ష పుష్పార్చన

బొడ్రాయిబజార్, జనవరి 1 : జిల్లా కేంద్రంలోని శబరినగర్ శ్రీ ధర్మశాస్త అన్నదాన సేవా సమితి ప్రాంగణంలో అయ్యప్ప స్వామికి లక్ష పుష్పార్చన పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. ధర్మశాస్త అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో మాలధారులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. సేవా సమితి నిర్వాహకులు యర్రంశెట్టి ఉపేందర్, అంతటి విజయ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురుస్వామి రాచకొండ దేవయ్య, సేవా సమితి నిర్వాహకులు వెంపటి పురుషోత్తం, రాచకొండ కృష్ణ, చీకూరి కృష్ణ, పిట్టల ఉపేందర్, శ్రీనాథ్, సముద్రాల రాంబాబు, పత్తిపాక వేణుధర్, మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్పకు లక్ష పుష్పార్చన చేస్తున్న భక్తులు

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి

మిర్యాలగూడ, జనవరి 1: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి కోరారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించి కోర్టు కేసులు సత్వరమే పరిష్కారమయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు జి.నాగమణి, పెరుమాళ్ల వెంకటేశం, బక్కా శ్రీనివాస్‌చారి, రామలింగయ్య, అరుణ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, రాజు, నర్సింహ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★ 800 Sq.Yds (120x60) East Facing 30 Feet Road, సూర్యనగర్ కాలనీ, నల్లగొండ నందు అమ్మకమునకు కలదు. ఫోన్ : 6303025110, 9888808442
NT-310845

FLAT FOR SALE
★ HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638